RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
అక్టోబర్ : 18 బుధవారం సంపుటి : 27 సంచిక : 229



2లో

## బాలాత్రిపురసుందరి సేవలో సెంట్రల్ బ్యాంక్ చైర్మన్ బన్నీ

## మెడికల్ కాలేజీ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కేపీ





2లో

## శ్రీవారి సన్నిధిలో గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా



అగ్ని న్యూస్, గిద్దలూరు:నవరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని కుటుంబ సభ్యులతో కలసి మంగళవారం ఉదయం వీఐపీ బ్రేక్ సమయంలో గిద్దలూరు శాసన సభ్యులు అన్నా రాంబాబు దర్శించుకున్నారు. స్వామి వారి దర్శనం అనంతరం దేవస్థానం అధికారులు, వేద పండితులు రంగనాయక మండపంలో స్వామి వారి తీర్థప్రసాదాలు,శేష వస్త్రాలతో వేద ఆశీర్వాదాలు అందచేశారు. అన్నా రాంబాబు వెంట పలువురు నియోజకవర్గ ప్రతి నిధులు స్వామి వారి దర్శనం చేసుకున్నారు.

## మార్కాపురం లోనూ సిట్ ఏర్పాటు

- భూ ఆక్రమణలపై ఉక్కు పాదం
- జెసి శ్రీనివాసులు



అగ్ని న్యూస్,మార్కాపురం: మార్కాపురం డివిజన్ లో చోటు చేసుకున్న భూ ఆక్రమణలపై ప్రభుత్వం ఎట్టకేలకు దృష్టి సారించింది. సబ్ కలెక్టర్ సిట్ బృందానికి చైర్మన్ గా వ్యవహరిస్తారు అని జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయం లో ఆయన, సబ్ కలెక్టర్ సేదు మాధవన్ తో కలిసి

2లో

## రవాణాశాఖ కార్యాలయానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే కేపీ





2లో

## బాలాత్రిపురసుందరి సేవలో సెంట్రల్ బ్యాంక్ చైర్మన్ బన్నీ

అగ్ని న్యూస్, త్రిపురాంతకం: జిల్లా సెంట్రల్ బ్యాంక్ చైర్మన్ వైయం ప్రసాద్ రెడ్డి (బన్నీ) మంగళవారం త్రిపురాంతకం లోని శ్రీమత్ బాలాత్రిపురసుందరి దేవిని దర్శించుకున్నారు ఆయనకు ఆలయ అర్చకులు ప్రసాద్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి,శేషవస్త్రాలు, తీర్థ ప్రసాదాలు అందచేశారు. ఈ సందర్భంగా బన్నీ ని యర్రగొండపాలెం వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులు ఇమ్మడిశెట్టి సుబ్బారావు, త్రిపురాంతకం నాయకులు సత్యనారాయణ రెడ్డి లు దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు.

## మెడికల్ కాలేజీ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కేపీ

అగ్ని న్యూస్, మార్కాపురం :మండలంలోని రాయవరం వద్ద నిర్మిస్తున్న మెడికల్ కాలేజ్ పనులను మార్కాపురం శాసనసభ్యులు కేపీ నాగార్జున రెడ్డి, పలువురు ప్రజా ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. అనంతరం అక్కడి సిబ్బందితో సమావేశమై పనుల పురోగతి గురించి అడిగి తెలుసుకున్నారు. త్వరగా భవన నిర్మాణాలు పూర్తయ్యేలా కృషి చేయాలని సిబ్బందికి సూచించారు. జగనన్న సురక్ష కార్యక్రమం లో…మార్కాపురం మండలం మాల్యవంతునిపాడు గ్రామంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో మార్కాపురం శాసనసభ్యులుకేపీ నాగార్జున రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగనన్న సురక్ష పథకం లో పాల్గొన్న ప్రజలకు పరీక్షలు చేసి మందులు పంపిణీ చేస్తారని ఎమ్మెల్యే తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. జగనన్న సురక్ష పథకం ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని ఆరోగ్యం కాపాడుకునే బాధ్యత మీదేనని వెల్లడించారు. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలంతా సంతోషం గా ఉన్నారని, అన్ని వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం మందులు కూడా ఉచితంగా ఇస్తారని అన్నారు. జగనన్న సురక్ష పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని ఉద్దేశంతో జగనన్న ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టాడని,జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం, గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్నటు వంటి పేదప్రజలకు ఒక గొప్ప వరమని తెలిపారు.

## మార్కాపురం లోనూ సిట్ ఏర్పాటు

మీడియాతో మాట్లాడారు. మార్కాపురం డివిజన్ భూములు ఎక్కడెక్కడ ఆక్రమించారు అనే దానిపై విచారణ జరిపి నివేదికను ప్రభుత్వానికి అందచేస్తారు. ముఖ్యంగా ఒంగోలు లో మాదిరిగా మార్కాపురం ప్రాంతంలో తప్పుడు రిజిస్ట్రేషన్ లపై ఎక్కువగా దృష్టి సారించే అవకాశం ఉంది. యర్రగొండపాలెం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో మార్కాపురం భూములు ఎటువంటి ఆధారాలు లేకుండానే బయటి వ్యక్తులకు రిజిస్ట్రేషన్ చేసిన సంఘటన పై బాధితులు ఇచ్చిన ఫిర్యాదుపై విచారణ జరిపి నివేదికను ఉన్నతాధికారులకు అందచేయనున్నారు. మొత్తం మీద మార్కాపురం డివిజన్ లో భూ ఆక్రమణలకు పాల్పడిన కేటుగాళ్ళకు సిట్ ఏర్పాటు కొరగాని కొయ్యగా మారింది అని చెప్పవచ్చు.

## రవాణాశాఖ కార్యాలయానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే కేపీ

అగ్ని న్యూస్,మార్కాపురం: మార్కాపురం ప్రాంతీయ రవాణాశాఖ కార్యాలయానికి మంగళవారం భూమి పూజ నిర్వహించారు. మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరితగతిన కార్యాలయం భవనాలు పూర్తి చేసి కార్యకలాపాలు నిర్వహించాలని ఆకాంక్షించారు. అనంతరం ప్రాంగణంలో మొక్కలు నాటారు. మార్కాపురం నుంచి ఒంగోలు వెళ్ళే మార్గంలో మెడికల్ కాలేజీ కి సమీపంలో ప్రాంతీయ రవాణాశాఖ కార్యాలయానికి ప్రభుత్వం భూమి ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ భూమి పూజ కార్యక్రమం లో ఆర్టీఓ అమర్ నాయక్, ఎంవిఐ మాధవరావు, మునిసిపల్ వైస్ చైర్మన్ ఇస్మాయిల్, ఎయంసీ చైర్మన్ గొలమారి శ్రీనివాస రెడ్డి, నాయకులు పత్తి రవిచంద్ర, కాశీం,ముత్తరెడ్డి వెంకటేశ్వర రెడ్డి పాల్గొన్నారు.

## వైడిపాడు లో జగనన్న సురక్ష కు విశేష స్పందన



అగ్ని న్యూస్, పెద్దారవీడు: మండలంలోని బోయిద గుంపుల గ్రామ పంచాయతీ లోని వైడిపాడు ఉన్నత పాఠశాల ఆవరణలో సర్పంచ్ బలుసు పాటి లుదియా నాగరాజు ఆధ్వర్యంలో జగనన్న సురక్ష పథకం కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యమానికి ముఖ్య అతిధి గా జడ్పిటిసి ఏరువ చలమారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్పిటిసి మాట్లాడుతూ వైడి పాడు లో నిర్వహించిన వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని, ప్రజలంతా ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన వృద్ధులకు, గర్భిణీలకు, పిల్లలకు అందరికీ వైద్య పరీక్షలు నిర్వహించి వారికి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుందని, జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా వైద్య పరీక్షలు,చికిత్స పూర్తిగా ఉచితమని తెలిపారు. ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా అందరికీ మొదట ఇంటింటికి వెళ్లి వైద్య సిబ్బంది ప్రతి ఒక్కరికి వైద్య పరీక్షలు నిర్వహించి, ,తరువాత క్యాంపు కూడా ఏర్పాటు చేస్తారన్నారు. మండల ప్రజలు ఇలాంటి మంచి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని ఆరోగ్య వంతులుగా ఉండాలని కోరారు. అనంతరం స్పెషలిస్ట్ డాక్టర్ లు సునీల్ నాయక్ ,వరుణ్ గాంధీ, మురళీకృష్ణ న్యూరో సర్జన్, కే.కిషోర్ లు పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జడ్పిటిసి ఏరువ చలమారెడ్డి నీ, సర్పంచ్ బలుసు పాటి లుదియ నాగరాజు, వైసీపీ మండల నాయకుడు వల్లేల ఈశ్వర్ రెడ్డి పూలమాల, సాలువాలతో సత్కరించారు. అనంతరం అంగన్వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన పోషకాహారా స్టాల్స్ ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ బాలకోటయ్య, చిమట వెంగయ్య, చిమట వెంకటరామయ్య, ఏర్వ మల్లికార్జున రెడ్డి, ఏర్వ వెంకటరెడ్డి, గుమ్మా రాజయ్య,సచివాలయ సిబ్బంది,అంగన్వాడి సిబ్బంది, ఎఎన్ఎం లు, ఆశ వర్కర్ లు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## పారిశుధ్య లోపం... వ్యాధుల భయం

అగ్ని న్యూస్,కొమరోలు: మండలంలోని తాటిచర్ల గ్రామంలో బురద నీరుకు దోమలు విపరీతంగా పెరిగి పారిశుధ్య చర్యలు లేక కంపు కొడుతుంది. అలాగే విష జ్వరాలు ప్రబలి హాస్పిటల్ పాలవుతున్నారు. ఈ విషయమై గ్రామ ప్రజలు పంచాయతీ కార్యదర్శిని, ఎంపీడిఓ ని మా గ్రామంలో దోమల మందు స్ప్రే చేయించ వలసిందిగా ఎన్నిసార్లు విన్నవించుకున్నప్పటికి ప్రయోజనం లేకపోయిందని జనం వాపోతున్నారు. ఈ సమస్య ఇలాగే కొనసాగితే ఇంకా ఎక్కువమంది విషజ్వరాల బారిన పడే అవకాశం ఉంది కనుక తక్షణమే అధికారులు స్పందించి తాటిచర్ల ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరుతున్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష ప్రారంభించిన ఎంపిపి తులసమ్మ



అగ్ని న్యూస్,కంభం: కంభం పట్టణంలోని సచివాలయం-4లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని కంభం మండల ఎంపీపీ చెగిరెడ్డి తులసమ్మ ప్రారంభించారు. ఆమె సభలో మాట్లాడుతూ ప్రతీ ఇంట ఆరోగ్యం.. జగనన్న ఆరోగ్య సురక్షతోనే సాధ్యం.. రాష్ట్రంలో ప్రతీ ఇంటిని సౌభాగ్యంగా ఉండాలన్నదే మన జగనన్న ఆలోచన.అనారోగ్యాన్ని తరిమికొట్టి ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా చేయాలనే జగనన్న ధ్యేయం అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, జేసీఎస్ కన్వీనర్, సచివాలయ కన్వీనర్లు, మండల కన్వీనర్లు, వార్డు మెంబర్లు, ఎంపీడీవో, మస్తాన్ వలీ, అధికారులు సచివాలయ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఉజ్వల పథకం తో 10వేల కలెక్షన్స్



అగ్ని న్యూస్, మార్కాపురం: గ్యాస్ కనెక్షన్ లేని వారికి కేంద్ర ప్రభుత్వం శుభవార్త అందించింది.ప్రకాశం జిల్లాకి ఉజ్వల పథకం కింద పదివేల గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేసినది అని బీజేపీ మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి పీవీ కృష్ణారావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్యాస్ కనెక్షన్ లేనివారు తెల్ల రేషన్ కార్డు కలిగి ఉంటే దగ్గరలోని గ్యాస్ ఏజెన్సీ ని సంప్రదించి ఈ కేవైసీ చేయించుకోవాలి అని ఆయన చెప్పారు. గ్యాస్ కనెక్షన్ కోసం స్థానిక ఏజెన్సీలలో రిజిస్ట్రేషన్ చేయించుకుంటే గ్యాస్ కనెక్షన్ మంజూరు చేస్తారన్నారు.ఈ అవకాశాన్ని పేద ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కృష్ణారావు కోరారు.

## ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో

# పేదవాడి ఆరోగ్యం కొరకే జగనన్న ఆరోగ్య సురక్ష




అగ్ని న్యూస్,గిద్దలూరు: గిద్దలూరు మండలం ముండ్లపాడు గ్రామ పంచాయతీలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని గిద్దలూరు ఎంపీపీ కడప లక్ష్మీ ప్రారంభించారు. ఆమె సభలో మాట్లాడుతూ ప్రతీ ఇంట ఆరోగ్యం..జగనన్న ఆరోగ్య సురక్షతోనే సాధ్యం అని,రాష్ట్రంలో ప్రతీ ఇంటిని సౌభాగ్యంగా ఉండాలన్నదేమన జగనన్న ఆలోచన అన్నారు. అనారోగ్యాన్ని తరిమికొట్టిఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా చేయాలనే జగనన్న ధ్యేయం అన్నారుఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బండారి నోవెల్, జే సి ఎస్ కన్వీనర్ బి ఓబుల్ రావు, గ్రామ సర్పంచ్ లక్ష్మీదేవి, వైస్ సర్పంచ్ శేషగిరి ,ఎంపీటీసీలు, స్పెషలాఫీసర్ విష్ణువర్ధన్, ఎంపీడీవో హేమలత ,డాక్టర్ షేక్ నాయబ్ రసూల్, వైద్యాధికారులు, సిబ్బంది,గ్రామ వాలంటీర్లు, సచివాలయం ఉద్యోగులు పాల్గొన్నారు.

# హైవే రోడ్డు పై అడ్డుగోడలు కట్టడాలు

## - పట్టించుకోని అధికారులు







అగ్ని న్యూస్, గిద్దలూరు: గిద్దలూరు పట్టణంలోని జాతీయ రహదారి అడ్డగోలుగా కట్టడాలు వెలుస్తున్నాయి. అనధికారికంగా వెలుస్తున్న హోటల్స్, రోడ్డు మీద అడ్డుగా వెలుస్తున్న రేకుల షెడ్లు, పరిమిషన్ లేని బిల్డింగ్‌లు ఇలాంటివి ఎన్నివెలుస్తున్నాచూసి చూడనట్టు మామూళ్ల మత్తులో ప్రభుత్వ అధికారులు చోద్యం చూస్తున్నారు.పట్టణంలో ఏవీధిలో చూసినా రోడ్లనుకూడా ఆక్రమిస్తూ పార్కింగ్‌కు స్థలం కేటాయించకుండా అనుమతులు ఒకదానికి తీసుకుంటూ, నిర్మాణాలు మరో విధంగా చేపడుతున్నారు. ఇంత జరుగుతున్నా మున్సిపల్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు గుప్పుమంటున్నాయి. ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాలు పలు మార్లు మున్సిపల్‌కమిషనర్లకు సూచించినా వారిలో కదలిక కనిపించడం లేదు. గిద్దలూరు నగరపంచాయతి అధికారులు కార్యాలయానికే పరిమితం కావడంతో ,అక్రమ కట్టడాలు కొనసాగుతూనే ఉన్నాయి.క్షేత్రస్థాయిలో అక్రమ కట్టడాలను గుర్తించాల్సింది పోయి తమకేమీ పట్టనట్లుగా వ్యవహరించడంతో పలు అనుమానాలకు తావిస్తోన్నాయినగర పంచాయతీ పరిధిలో కొందరు అక్రమార్కులకు మాత్రం ప్రభుత్వ నిబంధనలు తమకు వర్తించవు అనేవిధంగా కట్టడాలు చేపడుతున్నారు. ఈ విధంగా తప్పుడు అనుమతులతో ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్న వారిపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు మాత్రం నిద్ర మత్తులో తూగుతున్నారన్న ఆరోపణలువస్తున్నాయి. కొందరు స్థలానికి పన్ను కడుతూ భవనాలు నిర్మించినప్పటికీ వారికీ నేటికీ స్థలం పన్ను మాత్రమే వసూలు చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండికొడుతున్నారని సోషల్ మీడియా వేదికగా ప్రజలు నగర పంచాయతీ అధికారులపై విమర్శలు గుప్పిస్తున్నారు. కొందరు నివాసాలకు అనుమతి తీసుకుని, వ్యాపార సముదాయాల నిర్మాణాలు చేపట్టి పార్కింగ్‌కు స్థలం వదలకుండా ట్రాఫిక్ అంతరాయానికి కూడా గురి చేస్తున్నారన్న విమర్శలు కూడా వున్నాయి. ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్, టౌన్‌ప్లానింగ్ వారూ స్పందించి అక్రమ నిర్మాణాలపై కొరడా ఝుళిపించాలని స్థానికులు కోరుతున్నారు.

## జగన్ దుర్మార్గానికి రోజులు దగ్గర పడ్డాయి

- టీడీపీ రాష్ట్ర నాయకులు వక్కలగడ్డ



అగ్ని న్యూస్, మార్కాపురం: రాష్ట్రంలో జగన్ దుర్మార్గానికి రోజులు దగ్గర పడ్డాయి అని, వచ్చే ఎన్నికల్లో జగన్ కు శృంగభంగం తప్పద ని టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ మల్లి కార్జున అన్నారు. మంగళవారం పట్టణంలోని 9వ వార్డు పరిధిలో ఆయన, పార్టీ నాయకులతో కలిసి బాబుతో నేను ఇంటింటికి ప్రచా ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం నాయ కులు ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేయుచూ బాబు అక్ర మ అరెస్టు గురించి వివరిస్తూ వారి నుండి 9261292612 నెంబర్ కు మిస్డ్ కాల్ ఇప్పించారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా ప్రధాన కా ర్యదర్శి తాళ్ళపల్లి సత్యనారాయణ, పట్టణ అధ్యక్షుడు మౌలాలి, కౌన్సి లర్ నాలి కొండయ్య యాదవ్,నాయకులు మల్లికార్జున శర్మ,వలి, పఠాన్, 9వ వార్డ్ తెలుగుదేశం నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఖాతాదారులకు అందుబాటులో మిని స్టేట్ బ్యాంకు




అగ్ని న్యూస్,గిద్దలూరు:ఆకవీడు బ్రాంచ్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ఇండియా ఖాతాదారులు ఇప్పుడు దిగులు చెందాల్సిన అవసరం లేదు...ఎందు కంటే ఎస్బిఐ కస్టమర్ లకు అందుబాటులోనే ఆకవీడు పరిధిలోని అనుములపల్లె గ్రామంలో ప్రధాన కూడలి వద్ద కాశయ్య కస్టమర్ సర్వీస్ పాయింట్ ( ఖాతాదారుల సేవా కేంద్రం ) ను ఏర్పాటు చేశారు. ఇక నుండి ప్రజలు కిలోమీటర్ల దూరం బ్యాంక్ ల వద్దకు వెళ్లి సమయాన్ని వృధా చేసుకోవాల్సిన అవసరం లేదు.. ఈ ఖాతా దారుల సేవా కేంద్రం ద్వారా బ్యాంకుకు సంబంధించిన అవసరాలు దాదాపు 80 శాతం వరకు పనులు తక్కువ సమయం తోనే పూర్తవు తాయని, ప్రజలంతా ఈ గొప్ప అవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాలని మిని స్టేట్ బ్యాంకు యజమాని కాశయ్య కోరారు. ఈ ఖాతాదారుల సేవా కేంద్రం ఉదయం 08 గంటల నుండి రాత్రి 08 గంటలవరకు అందుబాటులోనే ఉంటుందని కాశయ్య అన్నారు. ఉచితంగానేఆర్థిక లావాదేవీలు ( డబ్బులు వేయడం గానీ తీయడం గాని ) జరుపబడునని తెలిపారు.

## మునిసిపల్ ఉద్యోగుల సంఘము రాష్ట్ర ఉపాధ్యక్షులుగా టపా వలి



అగ్ని న్యూస్, గిద్దలూరు : భీమవరం లో జరిగిన ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ మినిస్ట్రీయల్ ఎంప్లాయిస్ అసోసి యేషన్ ఎన్నికల లో స్టేట్ కమిటీ లో వైస్ ప్రెసిడెంట్ గా గిద్దలూరు నగర పంచాయతీలో సీనియర్ అసిస్టె ంట్,ఇంచార్జీ సానిటరీ ఇన్స్పెక్టర్ షేక్ టపా ఖాదర్ వలి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయనను మంగళ వారం కార్యాలయంలో తోటి ఉద్యోగులు ఘనంగా సన్మానం చేసి అభినందనలు తెలిపారు. అభినందనలు తెలిపిన వారిలో నగర పంచాయతీ కమిషనర్ వై రామకృష్ణయ్య, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఆశిష్ కుమార్, సీనియ ర్ అసిస్టెంట్ వంశీకృష్ణ, జూనియర్ అసిస్టెంట్ వెంకటయ్య, అకౌంట్స్ ఆఫీసర్ రామ కోటేశ్వరమ్మ, నగర పంచాయతీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

# నాయుడిపేట లో గడప గడపకు



అగ్ని న్యూస్, కొనకనమిట్ల: కొనకనమిట్ల మండలం గొట్లగట్టు గ్రామ (సచివాలయం)పంచాయతీ పరిది నా యుడిపేట,ఎస్సిపాలెంలో మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాస రెడ్డి తో కలిసి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే కె.పి నాగార్జున రెడ్డి పాల్గొన్నారు. ఎమ్మెల్యే ప్రతి గడపకు వెళ్లి లబ్ది దారులకు జగన న్న ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించి, వారికి సంక్షేమ పథకాల కరపత్రాలు అంద జేశారు. అవ్వ తాతలతో మాట్లాడి సమస్యలు తెలుసుకుంటూ ముందుకు సాగారు. ఫించన్ ఇంటికి వచ్చి ఇస్తున్నారా అంటూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# గిద్దలూరులో దసరా వసూళ్ల దందా

అగ్ని న్యూస్, గిద్దలూరు: గిద్దలూరు లో దసరా పండుగ సందర్భంగా కొన్ని కార్యాలయాల సిబ్బంది ప్రజల వద్ద దసరా వసూళ్ల దందా మొదలుపెట్టారు.వేలకు వేలు జీతాలు తీసుకుంటూ 100 రూపాయలు దగ్గర నుంచి వేల రూపాయల వరకు పుస్తకాల పట్టుకుని కొంత మంది ఇంటింటికి తిరుగుతూ ,మరి కొంతమంది వ్యాపార సముదాయాల వెంట తిరుగుతూ ప్రభుత్వం నుంచి మాకు వచ్చే జీతాలు సరి పోవడం లేదంటూ, సామాన్య ప్రజలు, వ్యాపారస్తుల నుంచి దసరా చందా ఇవ్వాలంటూ పట్టి పీడస్తున్నా వసూలు చేస్తున్నారు.ఇప్పటికైనా సంబంధించిన ఉన్నత అధికారులు దీనిపై వెంటనే స్పందించాలని ప్రజలు కోరుచున్నారు.














ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

RK అగ్నిన్యూస్ The Power Of Truth


# మార్కాపురం పట్టణంలో వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం



**అమ్మవారి శాల లో మంగళవారం నాటి ఉత్సవాలు...**







Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)